AP 4PG 1 - 2- 2026 SUNDAYqxp_Layout 1 01-02-2026 07:25 AM Page 2



## రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక



యాడికి, జనవరి 31 (అనంత ప్రభ)

యాడికి మండలంలో రైతు సంఘం నూతన మండల కమిటీని శనివారం వేములపాడు గ్రామంలో ఎంపిక చేశారు. సీపీఐ సీనియర్ నాయకులు వి.కే. ప్రదీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా చిట్టెంరెడ్డి రంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా హనుమంత రామ చౌదరి ఎంపికయ్యారు. సెక్రటరీగా రామసుబ్బారెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఆదినారాయణ రెడ్డి, రైతు సంఘం సభ్యులుగా హాజీవలి, ఇబ్రహీం, చిన్న పుల్లారెడ్డి, పెద్ద కుల్లాయిరెడ్డి, పెద్ద పుల్లారెడ్డి, ఆవుల ప్రసాద్, మారుతి ప్రసాద్, మల్లికార్జున, విశ్వనాథ్, గిరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చిట్టెంరెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, నియోజకవర్గ నాయకులు శ్రీరాములు, ఓబిరెడ్డి, సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రతి శుక్రవారం డ్రైడే తప్పనిసరి



యాడికి, జనవరి 31 (అనంత ప్రభ

జిల్లా మలేరియా అధికారి డి. ఓబుల్ ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. యాడికి మెడికల్ ఆఫీసర్ డా. పరమేశ్వర్, డా. సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు నేతృత్వంలో ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టి, ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రై డే తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండే పాత్రలు, పాత టైర్లు, పూల కుండీలు తదితరాలలో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎం స్వర్ణలత, మేల్ హెల్త్ అసిస్టెంట్ మద్దిలేటి, ఎంఎల్ హెచ్ పి శ్వేతా మాధురి, ఆశా కార్యకర్తలు మహబూబ్ భీ, వరలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు

## కోన రహదారిపై వున్న ట్రాన్స్ఫార్మర్లతో ప్రమాద ముప్పు



యాడికి, జనవరి 31 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ సమీపంలో కోన రామలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి వెళ్లే రహదారి పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్‌తో ప్రమాదాల ముప్పు ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ తెలిపారు. ఇదే విధంగా పిన్నేపల్లె మార్గ మలుపు వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ కూడా ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకుని, మండల వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను ప్రమాదం లేని ప్రాంతాలకు మార్చాలని, ఉన్నతాధికారుల ద్వారా తక్షణ పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, జయచంద్ర, చిన్న యేసు తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామాభివృద్ధి



యాడికి, జనవరి 31 (అనంత ప్రభ)

యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామంలో యాడికి మండల డిప్యూటీ ఎంపీడీవో శశికళ, గ్రామ సర్పంచ్ మార్కె రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పలు వీధుల్లో మురుగు కాలువల శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టించి, కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలు పంచాయతీ వారు ఏర్పాటు చేసిన వాహనంలోనే చెత్తను వేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు మార్కె రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దగ్ధమైన గడ్డివాము



యాడికి, జనవరి 31 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని పెద్దపేట గ్రామానికి చెందిన కురుపాటి శ్రీనివాసులు తన గడ్డివామును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడముతో దగ్ధమై తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. సు-మారు 50000 రూపాయలు విలువ చేసే గడ్డి వాము కాలిపోయిందని ఆవేదన వ్యక్తము చేశారు. ఈ ప్రమాదంతో జీవనాధారం దెబ్బతిన్నందున అధికారులు స్పందించి న్యాయం చేయాలని శ్రీనివాసులు కోరారు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు అధ్యక్షతన ముగిసిన మధ్యవర్తిత్వం




అనంత, జనవరి 31 (అనంత ప్రభ)

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,జిల్లా కోర్టు ప్రాంగణం నందు శనివారం రోజున జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ భీమారావు అధ్యక్షతన మధ్యవర్తిత్వం శిక్షణా కార్యక్రమం ముగిసింది.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు అనంతపురము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు, నిపుణుల కోసం మధ్యవర్తిత్వంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 40 గంటల పాటు నిర్వహించడం జరిగిందిని అనంతపురము జిల్లా న్యాయ మూర్తి ఈ. భీమారావు తెలిపారు. సుప్రీమ్ కోర్టు ఆదేశాల మేరకు హై కోర్ట్ మధ్యవర్తిత్వం ప్రవేశపెట్టాలని తీర్మానించింది అన్నారు. ఈ నెల ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 40 గంటల పాటు మధ్యవర్తిత్వంతో ఏ విధంగా చేసి కేసులు పరిష్కరించాలో అనూప్ కుమార్, వాస్తవ మరియు శశిదేవి లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అనంతపురము మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సత్యవాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అనంతపురము కార్యదర్శి ఎన్.రాజశేఖర్, న్యాయవాదులు సంఘం అధ్యక్షుడు గురుప్రసాద్, ఎన్నిక కాబడిన ఉమ్మడి జిల్లాల న్యాయ వాదులు పాల్గొన్నారు

## విజన్ విద్యార్థులకు చట్టాలు, జీవిత లక్ష్యాలపై అవగాహన కల్పించిన సీఐ శ్రీనివాసులు



యాడికి, జనవరి 31 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్ విద్యార్థులతో యాడికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్. శ్రీనివాసులు చట్టాలు, జీవిత లక్ష్యాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోలీస్ వ్యవస్థ, చట్టాలు, జీవిత లక్ష్యాలు తదితర అంశాలపై పలు ప్రశ్నలు అడగగా సీఐ శ్రీనివాసులు ఎంతో ఓర్పుతో, స్పష్టంగా సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి, పోలీస్ స్టేషన్‌లో జరిగే కార్యక్రమాలు, దొంగలను ఎలా పట్టుకుంటారు, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఏం చేయాలి వంటి ప్రశ్నలను అడిగారు. వీటికి సీఐ శ్రీనివాసులు సులభమైన ఉదాహరణలతో వివరించారు. విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యం పెట్టుకోవాలని, క్రమశిక్షణతో జీవించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని హితవు పలికారు. అలాగే కేసు ఫైల్స్, చట్టాల ప్రాముఖ్యత, పోలీస్ బాధ్యతల గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ తమ విలువైన సమయాన్ని వెచ్చించి విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన సీఐ శ్రీనివాసులు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ఇంద్రానగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తీవ్ర విమర్శలు



ఆదోని, జనవరి 31 (అనంత ప్రభ)

ఈరోజు వైఎస్ఆర్సీపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు, వైఎస్ఆర్సీపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంద్రానగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డులో కల్తీ జరిగిందని, గత వైఎస్ఆర్సీపి ప్రభుత్వ కాలంలో ఆవు కొవ్వు, పంది కొవ్వు, చేపల కొవ్వు కలిసిందంటూ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కూటమి ప్రభుత్వం విష ప్రచారాలు చేస్తోందని సాయి ప్రసాద్ రెడ్డి విమర్శించారు. ఈ విషయంలో సీబీఐ కోర్టు లడ్డులో కల్తీ లేదని స్పష్టం చేసినప్పటికీ, కూటమి ప్రభుత్వం కోర్టు తీర్పులను కూడా అవహేళన చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తోందని, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలు పెరిగిపోయినా పాలకులకు ఏమాత్రం చలనం లేదని విమర్శించారు. ప్రజల్లో వైఎస్ఆర్సీపి పట్ల ఉన్న ఆదరణను ఓర్వలేకే పార్టీని బలహీనపరిచే కుట్రలు చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజా కోర్టులో కూటమి ప్రభుత్వం తప్పక ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, వైఎస్ఆర్సీపి ఆదోని పట్టణ అధ్యక్షులు బి. దేవా, ఉపాధ్యక్షులు ఉప్పర నారాయణ, ప్రధాన కార్యదర్శులు మల్లెల తాయన్న, ఇర్ఫాన్ భాష, గాజుల నాగరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసోబు, ప్రచార అధ్యక్షులు పరిగెల నారాయణ, గోవిందు సుధాకర్, ఆర్వీ బాబు, కౌన్సిలర్ ఫయాజ్, టౌన్ సెక్రటరీ వీరాంజి, ఆర్కే రామకృష్ణ, లోకేశ్వరి, శ్రీలక్ష్మి, అల్తాఫ్ భాష, మహబూబ్ భాషా, నీయాజ్ మహ్మద్, రవి రెడ్డి, వెంకటేష్ రెడ్డి, జైపాల్, మధుబాబు, చిన్న తిమ్మప్ప, దినేష్, ఈశ్వర్, లక్ష్మణరావు, నర్సింలు, రమేష్, సాబీర్, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు

## పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు సర్వర్ సమస్యపై అధికారులకు వినతి



ఆదోని, జనవరి 31 (అనంత ప్రభ)

ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి ఆదేశాల మేరకు నిజాముద్దీన్ కాలనీ, నార్త్ మండల పరిధిలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పింఛన్దారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షించారు.

అయితే ఈరోజు పింఛన్ పంపిణీ సమయంలో సర్వర్ ఆలస్యంగా పనిచేయడం వల్ల పలువురు పింఛన్దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో వృద్ధులు, వికలాంగులు అసౌకర్యానికి గురయ్యారు. ఈ విషయాన్ని గమనించిన బీజేపీ నాయకులు అక్కడి అధికారులతో మాట్లాడి, భవిష్యత్తులో ఇలాంటి సాంకేతిక సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పింఛన్ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించే బాధ్యత అధికారులదేనని, రాబోయే రోజుల్లో సర్వర్ సమస్యలను పూర్తిగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పింఛన్దారులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నార్త్ మండలం కార్యదర్శి వాల్మీకి చంద్ర పాల్గొని, పింఛన్దారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు

## పోలీసు డైరీని ఆవిష్కరించిన ... జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారు..



పుట్టపర్తి జనవరి 31 (గోదావరి ప్రతినిధి):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రూపకల్పన చేసిన 'పోలీసు డైరీ - 2026' ను జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారు శనివారం పుట్టపర్తి లోని సాయి ఆరామంలో ఆవిష్కరించారు.

ఈ డైరీలో పోలీసు అధికారులకు మరియు పోలీసు సిబ్బందికి నిత్యం అవసరమయ్యే అన్ని రకాల కీలక సమాచారాన్ని పొందుపరచడం పై ఎస్పీ గారు హర్షం వ్యక్తం చేశారు.

ఈ డైరీ విధుల్లో ఉన్న పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ గారు ప్రశంసించారు.

ఈ పోలీసు డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో డీఎస్పీ లు నరసింగప్ప, శివనారాయణ స్వామి, ఇందిరా, విజయ్ కుమార్, హేమంత్ కుమార్, మహేష్ , స్పెషల్ బ్రాంచ్ సిఐ వెంకటేశ్వర్లు , రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం కమిటీ సభ్యులు సూర్య కుమార్, జిల్లా కమిటీ సభ్యులు దాదా పీర్ , సి ఐ లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలం పలు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన తెదేప నాయకులు



ఆత్మకూరు, జనవరి 31 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండల ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు యాలేరులో శనివారం రోజు మండల తెదేపా నాయకులు ప్రభుత్వ అధికారులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. అలాగే మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో పెన్షన్ లబ్ధిదారులకు మరియు నూతన పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మురళి, మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండి పరుశురాం, పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, లక్ష్మీనారాయణ, యూనిట్ ఇన్చార్జి పెద్దన్న, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య, దాసరి అనిల్, మొద్దు ఈడికి శివయ్య, నాగేంద్ర, వసంత, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు కలిసి పంపిణీ చేయడం జరిగింది

## జయపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



కూడేరు, జనవరి 31 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం జయపురం గ్రామంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సూచనతో స్థానిక తెదేపా నాయకులు సచివాలయ అధికారులతో కలిసి శనివారం రోజున ఉదయం 6:00 గంటల నుండే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ అధికారులు పెన్షన్ ను పంపిణీ చేశారు

## రైతు సేవ కేంద్రం ద్వారా రైతులకు యూరియా పంపిణీ




ఆత్మకూరు, జనవరి 31 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం బి. యాలేరు గ్రామంలోని శనివారం రోజున రైతు సేవ కేంద్రం ద్వారా రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతిని శశాంక్ బాబు, ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి యూరియా పంపిణీ చేశారు.

## జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ కు రూ.5000/- రూపా రగ్బీ బాల్ ను వితరణ చేసిన కే ఆనంద్



బి కే ఎస్, జనవరి 31 (అనంత ప్రభ)

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని సిద్ధిరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 5000/- విలువ చేసే షూటింగ్ బాల్, రగ్బీ బాల్ ను కే ఆనంద్ వితరణ చేసినట్లు హెచ్ఎం నీరజ తెలిపారు. దాతకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం నాగేంద్ర ప్రసాద్, పీడీ గట్టు నాగరాజు, కోటప్ప, బాలకృష్ణ, కమల, వెంకటలక్ష్మి,మధుమాల తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన తెదేపా ప్రధాన కార్యదర్శి



ఆత్మకూరు, జనవరి 31 (అనంత ప్రభ)

రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ఆత్మకూరు మండల పరిధిలోని సింగంపల్లి గ్రామంలో శనివారం రోజున తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గుండారపు నరసింహ చౌదరి, గ్రామపంచాయతీ కార్యదర్శి ముకాంబికా తో కలిసి ఇల్లు ఇల్లు తిరుగుతూ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు.

## కూడేరులో పెన్షన్ పంపిణీ కార్యక్రమం



కూడేరు, జనవరి 31 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ, మరియు తెదేపా సీనియర్ పయ్యావుల శ్రీనివాసులు సూచన మేరకు ఫిబ్రవరి నెల రాకముందే, ఒకరోజు ముందే ప్రభుత్వం పెన్షన్ దారులకు ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేసినారు, ఇది మన ప్రభుత్వం, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## మూడవ పట్టణ ఎస్. ఐ. వెంకటేశ్వర్లు పదవి విరమణ.




అనంతపురం, జనవరి 31 (అనంత ప్రభ)
మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు సబ్ -ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించుచున్న వెంకటేశ్వలు ఈరోజు సాయంత్రం తమ పదవి విరమణ ఆత్మీయ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ డి. ఎస్. పి. మరియు సి.ఐ. లు రాజేంద్రనాథ్ యాదవ్, వెంకటేశ్వర్లు ట్రాఫిక్ సి. ఐ. నాయక్. ఎస్. ఐ. లు, ప్రసాద్, లక్ష్మనరావు, మూడవ పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరియు కుటుంబ సభ్యులు మధ్యన పదవి విరమణ ఆత్మీయ సభ ను ఘనంగా జరిగింది.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కార్యక్రమం



ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబాటు
ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం ఆదోని నియోజకవర్గం విరుపాపురం గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులను స్వయంగా కలుసుకుని వారి ఆరోగ్యం, అవసరాలు, సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వృద్ధుల ఆశీస్సులు తీసుకుంటూ, వారి సంక్షేమం మరియు గౌరవప్రదమైన జీవితం కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి మాజీ సర్పంచ్ వీరేష్ యాదవ్, సీనియర్ నాయకులు కృష్ణతో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ప్రజల నమ్మకం -- మా బాధ్యత
సేవే ధ్యేయం -- తెలుగుదేశం పార్టీ
ఇంకా కావాలంటే మరింత చిన్నగా లేదా పేపర్‌కు సరిపోయేలా మరో వెర్షన్ కూడా తయారు చేస్తాను

## 'గుణాత్మక ' పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ



పుట్టపర్తి, జనవరి 31 (అనంత ప్రభ)
ఫిబ్రవరి నెల 2 నుంచి " 9 వరకు అన్ని జిల్లాలతో పట్టధారు పాసు పుస్తకాల పంపిని జరుగుతుందని తప్పులు లేకుండా ,ఞ= కోడ్ సరిగ్గా ఉండేటట్లు జాగ్రతలు చూచుకొని పట్టాదారు పాసు పుస్త కాలు జారీ చేసేందుకు తగు ఏర్పాట్లు చేసు చేసుకోవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇంతకుముందు మార్చి, ఏప్రిల్ నెలలో పంపిని చేయవలసిన పాసుపుస్తకాల కుసంబంధించి పట్టాదారు వివరాలు, పొలం విస్తేర్ణం వివరాలను క్షేత్రస్థాయి లో పరిశీలించి మార్పులు చేయవలసినచో ముందే ఫిబ్రవరి నెలలోనే ఏర్పాట్లు చేసుకుని సరి చేసుకోని పాసుపుస్తకాల పంపిణీకి సిద్ధాం కవల్సిండింగాల అదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంతో జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ,ఆర్డీఓ లు పాల్గొన్నారు

## పెండింగ్‌లో ఉన్న దుల్హని స్కీం పెళ్లి కానుకను వెంటనే విడుదల చేయాలి



ఆదోని, జనవరి 31 (అనంత ప్రభ)
టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ డిమాండ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు పెండింగ్‌లో ఉన్న దుల్హని స్కీం పెళ్లి కానుకను త్వరలోనే విడుదల చేయాలని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ గారు కోరారు.
శనివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు పూర్తయిందని, సూపర్ సిక్స్‌లో భాగంగా అన్ని సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతూ ప్రజల్లో విశేషమైన ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా ప్రభుత్వ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు.
అయితే, మధ్యతరగతి మరియు పేద ముస్లిం మైనార్టీ కుటుంబాల ఆడపిల్లల తల్లిదండ్రులు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, పెళ్లి ఖర్చుల భారం వల్ల చాలా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దుల్హని స్కీం పెళ్లి కానుక కోసం వేలాది కుటుంబాలు ఆశతో ఎదురుచూస్తున్నాయని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, దుల్హని స్కీం పెళ్లి కానుకను అన్‌కండిషన్‌గా అమలు చేస్తారని ప్రజలు గట్టి ఆశలు పెట్టుకున్నారని గడ్డా ఫక్రుద్దీన్ తెలిపారు.ఈ విషయంపై మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫారుక్ , అలాగే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నెలలో జరిగే క్యాబినెట్ సమావేశంలోనే దుల్హని స్కీం పెళ్లి కానుకకు ఆమోదం తెలపాలని, వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి పథకం అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
అదేవిధంగా, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ముస్లిం మైనార్టీ వేదికలో ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. పెళ్లి చేసుకునే ప్రతి ముస్లిం మైనార్టీ ఆడపిల్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి, తరువాత టెన్త్ క్లాస్ సర్టిఫికెట్, ఆన్‌లైన్ దరఖాస్తులు వంటి కండిషన్లు పెట్టి మాట తప్పారని ఆరోపించారు. ఈ కారణంగా అనేక మంది లబ్ధిదారులు నిరాశకు గురయ్యారని అన్నారు.
అందుకే, అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు రెండు సంవత్సరాల ముందే దుల్హని స్కీంను అన్‌కండిషన్‌గా అమలు చేస్తామని ప్రకటించారని, కుల--మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సంక్షేమం అందించే నాయకుడు చంద్రబాబు నాయుడు గారని ప్రశంసించారు.
రాష్ట్ర ప్రజల తరఫున దుల్హని స్కీం పెళ్లి కానుకను వెంటనే అమలులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి గారిని గడ్డా ఫక్రుద్దీన్ గారు విజ్ఞప్తి చేశారు.

## సూపర్ సిక్స్ పథకాలను సూపర్‌గా అమలు చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం



మంత్రాలయం, జనవరి 31 (అనంత ప్రభ)
సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందిస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్‌గా అమలు చేస్తోందని మంత్రాలయం టిడిపి ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ఒకటో తారీకు సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడం పేదలకు పండుగలా మారిందని తెలిపారు.
కౌతాళం మండలం తోవి గ్రామంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రాలయం టిడిపి ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జి వాల్మీకి బి. లక్ష్మన్న, మంత్రాలయం నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జి ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.
ఈ సందర్భంగా ఎన్. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రం అప్పుల భారం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకే పెన్షన్లను ముందుగానే అందిస్తున్నామని తెలిపారు.
జనసేన పార్టీ ఇంచార్జి వాల్మీకి బి. లక్ష్మన్న మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఒకవైపు రాష్ట్రాభివృద్ధి, మరోవైపు సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో ఉప ముఖ్యమంత్రి విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు.
బిజెపి పార్టీ ఇంచార్జి ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని చెప్పారు.
ఈ కార్యక్రమంలో టీబీపీ చైర్మన్ టిప్పు సుల్తాన్, సింగిల్ విండో చైర్మన్లు కుంటనాల మారెప్ప, వెంకటపతి రాజు, టిడిపి మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు, జనసేన పార్టీ మంత్రాలయం మండల అధ్యక్షుడు బీవీ రవిచంద్ర, కౌతాళం మండల అధ్యక్షుడు పి. సుమిత్ర, పెద్దకడబూరు మండల అధ్యక్షుడు జి. బజారి, కోసిగి మండల అధ్యక్షుడు సి. వీరారెడ్డి, కౌతాళం మండల జనసేన నాయకులు ఎస్. చిన్న, వై. నాగేష్, తిక్కయ్య, ఈ. రప్ప, లింగన్న, నరసింహులు, టిడిపి సీనియర్ నాయకులు అడిగొప్ప గౌడు, సతీష్ నాయుడు, శంకర్, రామలింగతో పాటు పెద్ద ఎత్తున టిడిపి, జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఎం. రమేష్ మాదిగ హత్య -- ఆంధ్రప్రదేశ్‌కు చీకటి రోజు




కర్నూలు, జనవరి 31 (అనంత ప్రభ)
ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంధిమడుగుల టి.ఎం. రమేష్ మాదిగను హత్య చేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే ఒక చీకటి రోజుగా భావిస్తున్నామని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దయ్య, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు.
కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం బొంధిమడగల గ్రామానికి చెందిన టి.ఎం. రమేష్ మాదిగ నిన్న సాయంత్రం వాకింగ్‌కు గ్రామ చివరికి వెళ్లిన సమయంలో, అదే గ్రామానికి చెందిన కొంతమంది ఆధిపత్య కులాలకు చెందిన వ్యక్తులు కాపు కాచి, ట్రాక్టర్‌తో ఢీకొట్టి, అనంతరం ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసిన ఘటనను వారు తీవ్రంగా ఖండించారు.
"ఒక మనిషిని చంపవచ్చు గానీ, ఆయన ఆశయాలను ఎవరూ చంపలేరు" అంటూ వారు గంభీరంగా స్పందించారు. ఈ దారుణ ఘటన దళిత సమాజంపై జరుగుతున్న అణచివేతకు నిదర్శనమని పేర్కొంటూ, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా టి.ఎం. రమేష్ మాదిగ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
రేపు బొంధిమడగల గ్రామంలో జరిగే అంత్యక్రియలకు దళిత, గిరిజన సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో
జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ,
జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ,
జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్,
ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జి బాబు,
నియోజకవర్గ ఇన్‌చార్జి రాజబాబు మాదిగ,
నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు,
మండల నాయకులు గందాలం తాయన్న,
పెద్దకడబూర్ మండల అధ్యక్షుడు మంచోది ఆదాము మాదిగ,
మండల ఇన్‌చార్జి మంచోది రవికుమార్,
జిల్లా నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి మాత విగ్రహ ప్రతిష్ట



తాడిపత్రి , జనవరి 31 (అనంత ప్రభ)
తాడిపత్రి పట్టణ కడప రోడ్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి మాత విగ్రహ ప్రతిష్ట అనంతపురం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు టీ.జీ భారత్, తాడిపత్రి శాసనసభ్యులు శ్రీ జెసి అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి విగ్రహ ప్రతిష్ట చేశారు... ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

## నాయకులారా... నోరు జాగ్రత్త! వైసీపీ నేతల వ్యాఖ్యలపై




ఆదోని, జనవరి 31 (అనంత ప్రభ)
విరుచుకుపడిన కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత, బాధ్యతారహిత వ్యాఖ్యలను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ గారు తీవ్రంగా ఖండించారు.
ప్రజల కోసం దశాబ్దాలుగా అభివృద్ధి, పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిపై వ్యక్తిగత దూషణలకు దిగడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల దిగజారిన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని ఆమె విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత లేకపోయినవారు వ్యక్తిగత విమర్శలతో చౌకబారు రాజకీయాలకు పాల్పడటం దురదృష్టకరమని పేర్కొన్నారు.
ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉందని, కానీ అవి అంశాలపై ఉండాలి గానీ వ్యక్తులపై అసభ్య వ్యాఖ్యల రూపంలో ఉండకూడదని గుడిసె ఆది కృష్ణమ్మ స్పష్టం చేశారు. రాజకీయ సంస్కారం, బాధ్యత అనే విలువలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించిందనడానికి ఇటువంటి వ్యాఖ్యలే నిదర్శనమని ఆమె అన్నారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, ఈ పురోగతిని తట్టుకోలేకే ప్రతిపక్ష నేతలు ఇలాంటి వ్యాఖ్యలకు దిగుతున్నారని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, తగిన సమయంలో సరైన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.
ఇకనైనా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసభ్య రాజకీయ వ్యాఖ్యలను మానుకుని, ప్రజా సమస్యలపై సానుకూల చర్చకు రావాలని ఆమె సూచించారు. లేనిపక్షంలో ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

## శ్రీ సత్యసాయి కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు జర్నలిస్టుల ఘన సత్కారం




పుట్టపర్తి జనవరి 31 (గోదావరి ప్రతినిధి):
శ్రీ సత్యసాయి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు సత్య సాయి జిల్లా జర్నలిస్ట్ ల తరుపున అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . శనివారం సాయంత్రం కమిటీ సభ్యులు ఐ న్యూస్ శివ రామకృష్ణ , పుట్టపర్తి సమాచార్ ఎడిటర్ గోగుల చక్రపాణి ,సంతోష్ రెడ్డి కొప్పెర్ల వెంకటసుబ్బయ్య
ఎద్దుల సంతోష్ రెడ్డి,శంకరప్ప లు కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్‌ను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సత్కరించారు.
సమర్థవంతమైన నిర్ణయంపై హర్షం
చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ల అంశాన్ని ప్రభుత్వం ఆదేశాలతో కలెక్టర్ ప్రత్యేక చొరవతో పరిష్కరించడంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సమావేశం ముగిసిన అనంతరం, కలెక్టర్‌కు శ్రీమద్ ఖాద్రి ,లక్ష్మీనరసింహస్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసి, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు






# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్ధ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవిందే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com